విశాలాంధ్ర అనంతపురం
www.visalaandhra.com
కర్నూలు, శనివారం 15, ఏప్రిల్ 2023

ముఖ్యమంత్రి పర్యటనను విజయవంతం చేయండి

విశాలాంధ్రబ్యూరో - అనంతపురం : రాష్ట్రముఖ్యమంత్రి పర్యటనను విజయవంతం చేయాలని జిల్లా ఇంచార్జి మంత్రివర్యులు, రాష్ట్ర విద్యుత్, సైన్స్ అండ్ టెక్నాలజీ, అటవీ - పర్యావరణ మరియు భూగర్భ గనుల శాఖ మాత్యులు పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి అధికారులను ఆదేశించారు. శుక్రవారం మధ్యాహ్నం స్థానిక ఆర్ అండ్ బి అతిథి భవనంలో రాష్ట్ర స్త్రీ,శిశు సంక్షేమ శాఖా మాత్యులు కె.వి.ఉషశ్రీ చరణ్, రాష్ట్ర ముఖ్యమంత్రి పర్యటనల కోఆర్డినేటర్ మరియు ఎమ్మెల్సీ తలసిల రఘురాం,జిల్లా కలెక్టర్ ఎమ్.గౌతమి, జిల్లా ఎస్పీ కె.శ్రీనివాస రావులతో కలిసి ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్లపై జిల్లా అధికారులతో సమీక్షించారు. జిల్లా ఇన్చార్జి మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి మాట్లాడుతూ, అనంతపురం జిల్లాలో కంటి వెలుగు కార్యక్రమం తర్వాత రెండవ కార్యక్రమంగాఈ నెల 17వ తేదీన సింగనమల నియోజకవర్గం లోని నార్పల మండల కేంద్రంలో జగనన్న వసతి దీవెన కార్యక్రమంలో రాష్ట్ర ముఖ్యమంత్రి పాల్గొంటున్నారని తెలిపారు. ఈ పర్యటనను జిల్లా కలెక్టర్ సూచనల మేరకు జిల్లా అధికారులంతా సమన్వయం చేసుకొని విజయవంతం చేయాలని సూచించారు. ఎండలు ఎక్కువగా ఉన్నందున తగినంత త్రాగు నీరు, ఓ ఆర్ ఎస్ ప్యాకెట్లు సిద్ధంగా ఉంచుకోవాలన్నారు. అలాగే తగినన్ని 104,108 వాహనాలను,స్పెషలిస్ట్ డాక్టర్లతో పాటు అవసరమైన వైద్యసిబ్బందిని ఏర్పాటు చేసుకోవాలన్నారు. ముఖ్యమంత్రి బహిరంగ సభకు హాజరయ్యే డిగ్రీకళాశాల యూనివర్సిటీల విద్యార్థులు,జగనన్న వసతి దీవెన లబ్ధిదారులకు సరిపడే బస్సులను ఏర్పాటు చేసుకోవాలని ఆర్టీసీ ఆర్ఎం,డిటిసిలకు సూచించారు. రాష్ట్ర స్త్రీ,శిశు సంక్షేమ శాఖా మాత్యులు కె. వి.ఉషశ్రీ చరణ్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి బహిరంగ సభకు హాజరయ్యే వివిధ కళాశాలల విద్యార్థులు, లబ్ధిదారులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఏర్పాట్లు చేయాల న్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి పర్యటనను విజయవంత మయ్యేలా అధికారులు కృషి చేయాలని మంత్రి సూచించారు. జిల్లా కలెక్టర్ ఎమ్.గౌతమి మాట్లాడుతూ, హెలిపాడ్ నుండి సభాస్థలి వరకు చేపట్టాల్సిన పనులకు సంబంధించి జిల్లా అధికారులకు స్పష్టమైన ఆదేశాలిస్తూ ఉత్తర్వులు జారీ చేయడం జరిగిందన్నారు. జిల్లా ఎస్పీ కే.శ్రీనివాసరావు మాట్లాడుతూ, రాష్ట్ర ముఖ్యమంత్రి పర్యటనకు పటిష్టమైన బందోబస్తు ఏర్పాట్లు చేస్తున్నామన్నారు.హిందూపురం ఎంపీ గోరంట్ల మాధవ్, ఎమ్మెల్సీఎస్.మంగమ్మ, గుంతకల్, తాడిపత్రి ఎమ్మెల్యేలు వై. వెంకట్రామిరెడ్డి, పెద్దారెడ్డి ,మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వరరెడ్డి,రాష్ట్ర విద్యా సలహాదారు ఆలూరి సాంబశివా రెడ్డి,జేసీ కేతన్ గార్గ్, అసిస్టెంట్ కలెక్టర్ఎస్.ప్రశాంత్ కుమార్, ఆర్డీవో మధుసూదన్, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

తాగునీటి, విద్యుత్ సమస్యలను పరిష్కరిస్తాం

విశాలాంధ్ర - యాడికి : మండల కేంద్రంలోని పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ పందు అనురాధ, ఉప సర్పంచ్ కాసా చంద్ర మోహన్ అధ్యక్షతన శుక్రవారం గ్రామ సభ ఏర్పాటు చేశారు. ఈ గ్రామసభకు వైసిపి మండల కన్వీనర్ బొంబాయి రమేష్ నాయుడు ముఖ్య అతిదిగా హాజరయ్యారు. ముందుగా భారత రాజ్యాంగ నిర్మాత భారతరత్న బి ఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. మండల కన్వీనర్ బొంబాయి రమేష్ నాయుడు, సర్పంచ్ పందు అను రాధ, ఉప సర్పంచ్ కాసా చంద్రమోహన్ మాట్లాడుతూ గ్రామాలలో తాగునీటి సమస్య, విద్యుత్ సమస్య, మురుగు నీటి సమస్య ఉంటే తమ దృష్టికి తీసుకు వస్తే వెంటనే పరిష్కరిస్తామని తెలిపారు. మన రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి, తాడిపత్రి ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి నాయకత్వంలో అందిస్తున్న నవరత్నాల పథకాలు అర్హులైన పేద ప్రజలకు,ప్రతి ఒక్కరికీ అందేలా చూడాలని అక్కడ ఉన్న మండల అధికారులను ఆదేశించారు. ఎంపీటీసీ సభ్యులు వెంకట నాయుడు,అవుకు రాజు, గొడ్డుమర్రి రామ్మోహన్, వార్డ్ నెంబర్ సభ్యులు తిరుపతి, రామచంద్ర, బాల పెద్దయ్య, శ్రీధర్, నరేంద్ర, గ్రామ ప్రజలు, సచివాలయ సిబ్బంది, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

నరేంద్ర మోడీని గద్దె దింపి దేశాన్ని కాపాడుకుందాం

విశాలాంధ్ర - అనంతపురం వైద్యం : ఈనెల 14 నుండి 30వ తేదీ వరకు సిపిఐ ఆధ్వర్యంలో ప్రచార జాత కార్యక్రమం నిర్వహించడం జరుగుతోంది అందులో భాగంగా అనంతపురం జిల్లా ఆత్మకూరు మండలంలో పంచాయిత్ ఆఫీస్ దగ్గర శుక్రవారం అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని సిపిఐ మండల కార్యదర్శి సనప నీళ్లపాళ్ల రామకృష్ణ అంబేద్కర్ విగ్రహానికి వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 132 వ ,జయంతి పురస్కరించుకొని ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీలను అన్ని మతాలకు బడుగు బలహీన వర్గాలకు రాజ్యాంగం రాసిన అంబేద్కర్ ఆశయాలను కొనసాగించాలన్నారు. సిపిఐ ఆత్మకూరు మండల వ్యవసాయ కార్మిక సంఘం రాప్తాడు నియోజకవర్గం ఉపాధ్యక్షుడు బి రామాంజనేయులు సిపిఐ శాఖ కార్యదర్శి ముత్యాలప్ప, దిలీఫ్, గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

గుంతకల్లు : డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జయంతి సందర్భంగా సిపిఐ,సీపీఎం పార్టీ ఆధ్వర్యంలో శుక్రవారం ప్రచార భేరీ చేపట్టారు. పట్టణంలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం అక్కడి నుండి పొట్టి శ్రీరాము కూడలి వద్ద వరకు ర్యాలి ప్రచారబేరి నిరసన చేపట్టారు.ఏపి రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు బి.గోవిందు,సీపీఐ నియోజికవర్గం కార్యదర్శి వీరభద్రస్వామి,సీపీఐ పట్టణ కార్యదర్శి గోపినాథ్ ,సీపీఐ మండల కార్యదర్శి రాము రాయల్, ఏపీ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు దేవేంద్ర ,సీపీఎం పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు బి.శ్రీనివాసులు ,సీపీఎం దాసరి శ్రీనివాసులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమాన్ని ఏఐటియుసి,సీఐటియు మండల కార్యదర్శులు ఈశ్వరయ్య,మారుతి ప్రసాద్ అధ్యక్షతన వహించారు.ఈ సందర్భంగా బి.గోవిందు మాట్లాడుతూ...ఏప్రిల్ 14 అంబేద్కర్ జయంతి నుండి 30 వరకు ప్రచార భేరీ కొనసాగుతుందన్నారు. మోడీని గెద్ద దించండి దేశాన్ని రక్షించండి ప్రచార కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు తెలియజేశారు. బిజెపి ప్రభుత్వాం గత 9 సంవత్సరాల నుండి ఒక పథకం ప్రకారం మత విద్వేషాలు రెచ్చగొట్టడం మన భారత రాజ్యాంగాన్ని లౌకిక తత్వాన్ని విధ్వంసం చేయడం, కార్పొరేటర్ల దేశంగా మార్చడం చేస్తున్నదన్నారు. మోడీ చేస్తున్న దుర్మార్గాలను ప్రశ్నించే వారిపై కేసులు నమోదు చేయడం నిర్బంధిస్తుందన్నారు. మన రాష్ట్రానికి ప్రత్యేక హౌదా వెనుకబడిన జిల్లాలకు ప్రత్యేక ప్యాకేజీ ఇవ్వకపోగా ఉత్తరాంధ్ర జిల్లాలకు తల మానికంగా ఉన్న విశాఖ స్టీల్ ప్లాంట్ ను అమ్మేస్తున్నారని చెప్పారు. మన రాష్ట్రంలో ప్రధానమైన రాజకీయ పార్టీలు మోడీని ఒక్క మాట అనడానికి భయపడుతున్నారని అన్నారు. మోడీ నియంతత్వ విధానాలకు వ్యతిరేకంగా పెద్ద ఎత్తున ప్రచార కార్యక్రమం చేపడతామని తెలియజేశారు.ఈ ప్రచార బేరిలో సీపీఐ మండల సహాయ కార్యదర్శి రామంజినేయులు, ఏఐటీయూసీ వర్కింగ్ ప్రెసిడెంట్ తలారి సురేష్, కెవిపిఎస్ నాయకులు జగిల్ రమేష్ ,సీపీఐ నాయకులు లక్ష్మీనారాయణ, మల్లయ్య, మురళి, నాగేంద్ర గడ్డం భాష ,సూరి, మహిళ సమాఖ్య నియోజికవర్గం కార్యదర్శి రామంజినమ్మ,శివమ్మ ,ఏ ఐఎస్ ఎఫ్ నియోజికవర్గం కార్యదర్శి వెంకట్ ,ఏఐఎస్ ఎఫ్ ఆర్గనైజింగ్ కార్యదర్శి వినోద్ ,ఏఐవై ఎఫ్ నాయకులు నందు,సీపీఎం నాయకులు కసాపురం రమేష్ ,సాకే నాగరాజు,బాషా,తిమ్మప్ప పాల్గొన్నారు.

రాప్తాడు: కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వాన్ని, ప్రధాని మోడీని గద్దె దింపడమే వామపక్షాల లక్ష్యమని సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి సి.మల్లికార్జున అన్నారు.నరేంద్ర మోడీని గద్దె దింపండి...దేశాన్ని కాపాడండి అనే నినాదంతో సిపిఐ సిపిఎం ఆధ్వర్యంలో ఈనెల 14 నుండి 30వ తేదీ వరకు చేపట్టనున్న ప్రచార జాత కార్యక్రమాన్ని ప్రారంభించారు. శుక్రవారం డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా రాప్తాడులో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం రాప్తాడు పురవీధుల్లో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనవసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను వ్యతిరేకిస్తూ పెద్ద ఎత్తున నినాదాలతో ర్యాలీ చేశారు. రాప్తాడు జాకీ ఫ్యాక్టరీని నెలకొల్పి నిరుద్యోగులకు ఉపాధి కల్పించాలన్నారు. ప్రభుత్వ సంస్థల ప్రవేశికరణను తక్షణమే నిలిపివేయాలన్నారు. డీజిల్ పెట్రోల్ గ్యాస్ ధరలు తగ్గించి నిత్యావసర సరుకులు సామాన్యులకు అందుబాటులో ఉండేలా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు.రాప్తాడు నియోజకవర్గ కార్యదర్శి పి. రామకృష్ణ, సహాయ కార్యదర్శి జి.శ్రీకాంత్, ఏపీ మహిళా సమాఖ్య నియోజక వర్గ కార్యదర్శి గౌని శారద, రాప్తాడు సహాయ కార్యదర్శి ఎం.చలపతి, నాయకులు రైతు సంఘం వెంకటనారాయణ, సిపిఎం రామాంజనే యులు, పోతులయ్య, సిపిఐ బాషా, రెడ్డప్ప, మౌలాలి, ముత్యాలు, కేశవ పాల్గొన్నారు.

రాయదుర్గం రూరల్ : భారతదేశ రాజ్యాంగ నిర్మాత 132 డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతినీ ఘనంగా సిపిఐ పార్టీ ఆఫీసులో నిర్వహించుకోవడం జరిగింది. బిజెపిని సాగనంపుదాం దేశాన్ని కాపాడుకుందాం అన్నీ 2వార్డ్, 3వార్డ్‌లో ప్రచారం చేయడం జరిగింది. సీపీఐ అనంతపురం జిల్లా కార్యవర్గ సభ్యులు నాగార్జున మాట్లాడుతూ భారతదేశ రాజ్యాంగ నిర్మాత అయిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 132వ జయంతిని పురస్కరించుకొని రాజ్యాంగంలో భద్రవర చినటు వంటి హక్కులను భిన్నత్వంలో ఏకత్వం లౌకికవాదం ప్రజాస్వామ్యంలో అందరూ సమానమే అని చెప్పడంలో భారత రాజ్యాంగం పేర్కొంది. కానీ దేశంలో ఉన్నటువంటి ప్రజలు కావచ్చు, అన్ని సామాజిక వర్గాల ప్రజలు కేంద్ర ప్రభుత్వం బీజేపీ నుంచి అనేక రకాల ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. భారత రాజ్యాంగానికి తుట్లు పొడుస్తున్న ఈ కేంద్ర ప్రభుత్వనికి తాగిన బుద్ధి చెప్పాలని అదేవిదంగా దేశంలో ప్రజాస్వామ్యం ప్రమాదం లో పడింది. ప్రతి వ్యక్తి కేంద్ర ప్రభుత్వ విధానాలను గొంతేతి చెప్పాల్సిన సమయం ఇది. లేకపోతే మనందరి భవిష్యత్తు చీకటిమైపోతుంది. మోడీ అమిత్ షా నాయకత్వంలో బిజెపి ఆర్ఎస్ఎస్ మతోన్మాదానికి పాల్పడు తూ రాష్ట్రాలలో మతోన్మాదాన్ని రేకెత్తిస్తూ ప్రజల మధ్య విద్వేషపు చిచ్చును రాజేస్తున్నది. ఇలాంటి వారిని తరిమికొట్టి, పరిశ్రమలను కాపడుకోవాలి, ఈ దేశంలో ప్రతి ఒక్క నిత్యావసర ధరలు పెట్రోల్, డీజిల్, గ్యాస్ తగాలి, అంటే బీజేపీ నీ గద్దెదించాలి అని కూడా ప్రైవేట్ పరం చేస్తే ప్రజలను ఆర్థికంగా దెబ్బతీసే అధిక ధరలు పెంచి దేశ ప్రజలతో చెలగాటమాడుతున్నారు. దీనిని వ్యతిరేకిస్తూ ప్రజా వ్యతిరేక విధానాలకు పాల్పడుతున్న బిజెపి ప్రభుత్వాన్ని సాగనంపాలనే దిశగా ప్రచార బేరిని 2వార్డ్, 3వార్డులో సిపిఐ ఆధ్వర్యంలో సిపిఐ ఆధ్వర్యంలో విస్తృతంగా ప్రచారం చేయడం జరిగింది. గురుస్వామి, పట్టణ కార్యదర్శి కోట్రెష్, నాయకులు నర్సింహులు, తిప్పేస్వామి, నాగరాజు, ఎఐవైఎఫ్, కార్యదర్శి అనిల్ ఎఐఎస్ఎఫ్, అంజి, ఎనాఎఫ్ఐ మహిళ సమైక్య కార్యదర్శి అయేషా తదితరులు పాల్గొన్నడం జరిగింది.

భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్

విశాలాంధ్ర బ్యూరో - అనంతపురం : భావితరాల ప్రజలకు ప్రధాన ఎప్పటికీ గుర్తుండే దాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి పి నారాయణస్వామి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ను కొనియాడారు. అంబేద్కర్ 132వ జయంతి సందర్భంగా బుక్కరాయసముద్రం మండలంలో చేపట్టిన జయంతి ఉత్సవాలలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.సిపిఐ సిపిఎం వామపక్షాల ఆధ్వర్యంలో సిపిఐ బుక్కరాయసముద్రం మండలంలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా సత్కరించడం జరిగినది.మోడీని గద్దె దింపండి దేశాన్ని కాపాడండి కేంద్ర బిజెపి ప్రభుత్వం ప్రజా వ్యతిరేక నిరంకుశ విధానాలపై ఏప్రిల్ 14 నుండి 30 వరకు ప్రచార భేరి కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఆయానాపిలుపునిచ్చారు. 1బిజెపి మతోన్మాద కార్పొరేట్ అనుకూల ప్రైవేటీకరణ విధానాలను తిప్పి కొట్టండి 2రాజ్యాంగ ప్రజాస్వామిక హక్కులను కాపాదాలన్నారు.ఏపీకి ప్రత్యేక హెరాదా విభజన హామీలు పోలవరం నిర్మాణం పై ద్రోహాన్ని నిరసించండి ,విశాఖ ఉక్కు ఫ్యాక్టరీ అమ్మకాన్ని వ్యతిరేకస్తూ ఉద్యమించండిసిపిఐ - సిపిఎం ఈ కార్యక్రమంలో పాల్గొన్నరు .సిపిఐ సింగనమల నియోజకవర్గం కార్యదర్శి టి నారాయణస్వామి, సిపిఐ బుక్కరాయసముద్రం మండల కార్యదర్శి కే మర్రి స్వామి, సిపిఎం మండల కార్యదర్శి కుల్లాయప్ప, మండల కార్యవర్గ సభ్యులు కె వెంకట్ శ్రీనివాస రావు, తిప్పే స్వామి, శ్రీనివాస్, 'సుభాన్ ఏఐవైఎఫ్ ఆనంద్ చాంద్ పాల్గొనడం జరిగింది.

కళ్యాణదుర్గం : భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కు సిపిఐ ఘన నివాళి అర్పించింది. ఆయన జయంతిని పురస్కరించుకుని శుక్రవారం కళ్యాణదుర్గంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు సంజీవప్ప నియోజకవర్గం గోపాల్ ఆధ్వర్యంలో విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ కేంద్ర బిజెపి ప్రభుత్వ ప్రజా వ్యతిరేక నీరంకుశ విధానాలపై ఏప్రిల్ 14 నుండి 30 వరకు ప్రచార ఆందోళన, సీపీఐ సిపిఎం ఆధ్వర్యంలో కళ్యాణ దుర్గం నియోజకవర్గ వ్యాప్తంగా నిర్వహిస్తామన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల వైఫల్యాలను ఎండగడుతూ ప్రచారం నిర్వహిస్తామన్నారు. బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అంబేద్కర్ రచించిన రాజ్యాంగానికి తూట్లు పొడుస్తూ దేశంలో ప్రజాస్వామ్యాన్ని కూని చేసిందన్నారు. దేశంలో ప్రభుత్వ ఆస్తులను కార్పొరేట్లకు కట్టబెడుతూ ధరలు పెంచి సామాన్య ప్రజలు నడ్డి విరిచిందన్నారు పదేపదే మనువాద సిద్ధాంతాలను ముందుకు తెస్తూ అంబేద్కర్ ఆశయాలకు తూట్లు పొడుస్తుంది అన్నారు దేశంలో రాష్ట్రంలో దళితులపై దాడులు పెరుగుతున్నాయని లాల్ నీల్ ఐక్యతతో తిప్పి కొట్టాల్సిన సమయం ఆసన్నమైందన్నారు. మోడీ ప్రభుత్వాన్ని గద్దె దింపడమే లక్ష్యంగా సిపిఐ సిపిఎం ప్రచార ఆందోళన సాగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్టియు నాయకులు మల్లికార్జున, సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు అచ్యుత్, ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు హనుమంతు, సురేష్, మహిళా సమాఖ్య తాలూకా అధ్యక్షులు లక్ష్మీదేవి, నాయకులు సల్లావుద్దీన్, సునీల్ తదితరులు పాల్గొన్నారు.

కూడేరు : డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలను మండల వ్యాప్తంగా ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆ గ్రామంలో అంబేద్కర్ విగ్రహాలకు చిత్రపటాలకు పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. కొర్ర కోడలు సర్పంచ్ చంద్రశేఖర్ యాదవ్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కోడూరు అంబేద్కర్ విగ్రహానికి సిపిఐ, సిపిఎం, దండోరా, ఎంఆర్పిఎస్ తదితర నాయకులు తోపాటు వివిధ రాజకీయ పార్టీలు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి ఘన నివాళులర్పించారు.

యాడికి : పెద్దవడుగూరు మండల కేంద్రంలోని జడ్పీ హైస్కూల్ వద్ద సిపిఐ సీనియర్ నాయకులు సూర్యనారాయణ రెడ్డి, సీపీఐ మండల కార్యదర్శి వెంకటరాముడు యాదవ్ ఆధ్వర్యంలో శుక్రవారం సీపీఐ కార్యాలయం నుండి డప్పు వాయిద్యాలతో హై స్కూల్ వద్ద డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి132వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశానికి సిఐ రామకృష్ణ, ఎంపీపీ శ్రీదేవి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న అవార్డు గ్రహీత భారతదేశానికి చేసిన సేవలను కొనియాడారు.సీపీఐ సీనియర్ నాయకులు నారాయణ, సిపిఐ మండల సహాయ కార్యదర్శి పోలారంగస్వామి, నాయకులు అల్లా బా కాష్, నారాయణస్వామి, ముత్యాల రెడ్డి, ఆదినారాయణ యాదవ్, సుధాకర్ గౌడ్, రంగనాయకులు, సిపిఎం నాయకులు చంద్రశేఖర్, దస్తగిరి, ఎమ్మార్పీఎస్ నాయకులు నాగేష్, రామాంజనేయులు పాల్గొన్నారు.

ఉరవకొండ : భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 132వ జయంతి కార్యక్రమాన్ని పురస్కరించుకుని శుక్రవారం ఉరవకొండలో సిపిఐ నాయకులు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కేశవరెడ్డి మాట్లాడుతూ బలహీన వర్గాల అభివృద్ధి కోసం ఎనలేని కృషి చేసిన అంబేద్కర్ యొక్క ఆశయాలను ప్రతి ఒక్కరు కూడా కొనసాగించాలన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నియోజకవర్గ కార్యదర్శి మల్లికార్జున సహాయ కార్యదర్శి మనోహర్, పార్టీ సీనియర్ నాయకులు శ్రీధర్ మండల కార్యదర్శి తలారి మల్లికార్జున, సిపిఐ నాయకులు గణప మల్లి, కార్మిక సంఘం నాయకులు చక్రధర్, సత్యమ్మ తదితరులు పాల్గొన్నారు.

ఉరవకొండ : భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 132వ జయంతి కార్యక్రమాన్ని పురస్కరించుకుని శుక్రవారం ఉరవకొండలో టిడిపి, వైసిపి సిపిఐ, కాంగ్రెస్, జనసేన, సిపిఎం పార్టీలతో పాటు దళిత ఎస్సీ ఎస్టీ ఉద్యోగ, కార్మిక సంఘాల ఆధ్వర్యంలో విడివిడిగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆ పార్టీల నాయకులు మాట్లాడుతూ బలహీన వర్గాల అభివృద్ధి కోసం ఎనలేని కృషి చేసిన అంబేద్కర్ యొక్క ఆశయాలను ప్రతి ఒక్కరు కూడా కొనసాగించాల న్నారు. కొన్ని సంఘాలు అన్నదానం రక్తదాన కేంద్రాలు కూడా ఏర్పాటు చేశారు. ఆస్పత్రిలో రోగులకు పండ్లు బ్రెడ్లు పంపిణీ చేశారు.

చంద్రబాబుతోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యం

విశాలాంధ్ర - బొమ్మనహాళ్ : రాష్ట్ర ప్రజలు కష్టాలు తీరుస్తూ రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి జరగాలంటే చంద్రబాబు నాయుడు మళ్లీ ముఖ్యమంత్రి కావాలని తెలుగుదేశం పార్టీ నాయకులు మురళి లేపాక్షి దిలీప్ పేర్కొన్నారు. శుక్రవారం సాయంత్రం మండలంలోని ఉంతకల్లు గ్రామంలో ఇదేం కర్మ మన రాష్ట్రానికి కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామ టిడిపి నాయకుల ఆధ్వర్యంలో టిడిపి నాయకులు ఇంటింటికి వెళ్లి రాష్ట్రంలో ప్రస్తుత పరిస్థితిని వివరించారు. టిడిపి హాయంలో గ్రామాల్లో జరిగిన అభివృద్ధిని వివరించారు. జగన్ పాలనలో రాష్ట్రంలోని అన్ని వర్గాల వారు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. టిడిపి యువ నాయకుడు మురళి, దిలీప్, లేపాక్షి, కించప్ప, లేపాక్షి పాల్గొన్నారు.

అంబేద్కర్ ఆశయ సాధన మన లక్ష్యం

విశాలాంధ్ర-అనంతపురం వైద్యం : భారతమాత ముద్దుబిడ్డ భారతరత్న శ్రీ డాక్టర్ భీమ్ రావ్ అంబేద్కర్ జయంతిని పురస్కరించుకుని మెడికే కళాశాలలో ప్రిన్సిపాల్ ఆచార్య డాక్టర్ ఆరేపల్లి శ్రీదేవి పుష్పగుచ్ఛాలతో అంబేద్కర్ కు నివాళి అర్పిస్తూ.. అంబేద్కర్ ఆశయాల సాధన మన లక్ష్యం కావాలని, అంబేద్కర్ కలలు కన్న భరతమాతను మనమంతా కలిసి తయారు చేయాలని, ప్రపంచంలోనే భారతదేశానికి ఒక ప్రత్యేక గుర్తింపును తీసుకువచ్చిన రాజ్యాంగ నిర్మాత డాక్టర్ అంబేద్కర్ అని తెలిపారు. తన ఆశయ సాధన కోసం లక్ష్యం కోసం ఎలాంటి కష్టాలు ఎదురైనా చిరునవ్వుతో ఆత్మస్వర్యం తో వాటిని ఎదుర్కొని భారతదేశం లోని అత్యంత ప్రాముఖ్యత కలిగిన వ్యక్తిగా ఆయన ఎదిగిన తీరు యువతకు స్ఫూర్తిదాయకమని ప్రిన్సిపాల్ శ్రీదేవి తెలిపారు.ఫోరెన్సిక్ మెడిసిన్ ప్రధాన విభాగాధిపతి డాక్టర్ ఆచార్య శంకర్, మైక్రో బయాలజీ సహచార్యులు ఆచార్య డాక్టర్ వేముల సరోజ, ఆఫీసు సూపరింటెండెంట్ రవికుమార్, సహాయకులు మల్లికార్జున, వైద్య విద్యార్థులు, శానిటేషన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. శానిటేషన్ సిబ్బంది ప్రిన్సిపాల్ ఆచార్య శ్రీదేవితో డాక్టర్ అంబేద్కర్ కేకును కట్ చేయించారు.

డి.హీరేహాళ్: రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి. ఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా గోడిసిలపల్లి సచివాలయం కార్యాలయం నందు మరియు అంబేద్కర్ కాలనీ నందు అంబేద్కర్ జయంతి వేడుకలు నిర్వహించారు. మండల సచివాలయం కన్వీనర్ రాళ్ళ తిమ్మారెడ్డి మాట్లాడుతూ డాక్టర్ బి. ఆర్ అంబేద్కర్ నడిచిన అడుగులలో అయన ఆశయాలు, కృషి, పట్టుదల ప్రతి ఒక్కరు అలవర్చుకోవాలని తెలిపారు. గ్రామ సర్పంచ్ రాళ్ళ రామలక్ష్మి, జిల్లా స్టిరింగ్ కమిటీ సభ్యులు పి రవీంద్రనాథ్ రెడ్డి, సచివాలయం వాలంటీర్స్. గ్రామ పెద్దలు.అంబేద్కర్ కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

మహిళల అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యం

విశాలాంధ్ర-ధర్మవరంటౌన్: మహిళా సంఘముల అభివృద్ధి ప్రభుత్వం యొక్క లక్ష్యమని ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంగా శుక్రవారం పట్టణంలోని మార్కెట్ యార్డ్ లో మూడవ ఆసరా విడతలో భాగంగా మెగా చెక్కు మహిళా సంఘాలకు అందజేశారు. వారు మాట్లాడుతూ మొత్తం రూరల్ పరిధిలో ఆసరాలో 794 మహిళా సంఘాలు ఉన్నాయని ఇందులో 7,934 మహిళా సంఘ సభ్యులకు ఆరు కోట్ల 48 లక్షలు వారి వారి బ్యాంకు ఖాతాలోకి జమ చేయడం జరిగిందన్నారు. జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ కామిరెడ్డిపల్లి సుధాకర్ రెడ్డి, ఏపీ స్పోర్ట్స్ డైరెక్టర్ ఓబిరెడ్డి, ఎంపీపీ గిరక రమాదేవి, వైఎస్ ఎంపిపి పాటిల్ కృష్ణారెడ్డి, మండలంలోని సర్పంచులు, ఎంపీటీసీలు, తహసిల్దార్ యూగేశ్వరి దేవి, ఏరియా కోఆర్డినేటర్ రామేశ్వర్ రెడ్డి,ఏపీఎం లక్ష్మీనారాయణ, వైయస్సార్ క్రాంతి పథ సిబ్బంది, గ్రామ సంఘ నాయకులు, మహిళా సంఘ సభ్యులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి పరామర్శ

విశాలాంధ్ర-పెనుకొండ: మండల పరిధిలోని కొండంపల్లి గ్రామంలో గిరిజన కుటుంబం పై వైసీపీ నాయకులు దాడిని ఖండించారు. శుక్రవారం వారి కుటుంబానికి పరామర్శించిన తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, జిల్లా అధ్యక్షులు పార్థసారథి ఆధ్వర్యంలో వారి కుటుంబ సభ్యులతో మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ అండగా ఉంటుందని, సత్యసాయి జిల్లా అధ్యక్షుడు బి కే పార్థసారథి అన్నారు. రెండు రోజుల క్రితం జగనన్న మా భవిష్యత్తు కార్యక్రమంలో భాగంగా ఇంటింటికి స్టిక్కర్ల అందించే కార్యక్రమాన్ని వైసీపీ చేపట్టింది. కొండపల్లి గ్రామానికి చెందిన శ్రీరాం నాయక్ అతని కుటుంబ సభ్యులు గడపగడపకు కార్యక్రమంలో ఎమ్మెల్యే శంకర్ నారాయణ మా కూతురుకు వస్తున్న వికలాంగ పింఛను రూ.5,000 చేస్తామని హామీ ఇచ్చాడని, అది నెరవేర్చలేదని, ఇప్పుడు ఎలా స్టిక్కర్లు అతికిస్తారని ప్రశ్నించారు. మాట మాట పెరగడం వాగ్వివాదం చోటు చేసుకోవడంతో వైసిపి నాయకులు మూకుమ్మడిగా దాడి చేశారనీ బాధితులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ క్రమంలో జిల్లా అధ్యక్షుడు బికె. పార్థసారథి బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. ఎవరైతే వైసిపి నాయకులు శ్రీరామ్ నాయక్ ఇంటిపై దాడి చేశారు. వారిపై ఎస్సీ, ఎస్టీ కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. కేసు నమోదు చేయకపోతే ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఆయనతోపాటుగా సర్పంచ్ శ్రీనివాసులు, కృష్ణారెడ్డి, నరసింహులు, తెదేపా నాయకులు పాల్గొన్నారు.

17న ముఖ్యమంత్రి రాక

విశాలాంధ్ర-పుట్టపర్తి : ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఈనెల 17న పుట్టపర్తి విమానాశ్రయానికి రానున్న సందర్భంగా కలెక్టర్ అరుణ్ బాబు అధికారులతో భద్రతపై సమీక్షించారు. శుక్రవారం కలెక్టరేట్ లో జిల్లా అధికారులతో ముందస్తు భద్రతపై సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడు తూ అనంతపురం జిల్లా నార్పల మండలంలో పలు అభివృద్ధి కార్యక్రమాలలో పాల్గొనడానికి వస్తున్నారన్నారు. 17న ఉదయం 9:45 గంటలకు గన్నవరం నుంచి ప్రత్యేక విమానంలో పుట్టపర్తి విమానాశ్రయానికి వస్తారన్నారు. ఇక్కడ నుంచి నార్పలకు వెళతారని మధ్యాహ్నం 1:30 గంటలకు తిరిగి సత్యసాయి విమానాశ్రయానికి చేరుకొని విమానంలో గన్నవరం వెళతారన్నారు. అధికారులందరూ సమన్వయంతో పర్యటనను విజయవంతం చేయాలన్నారు. కలెక్టర్ తో పాటు ఎస్ పి మాధవరెడ్డి, జాయింట్ కలెక్టర్ టీఎస్ చేతన్, అదనపు ఎస్ పి రామకృష్ణ ప్రసాద్ తదితరులు సమీక్షలో పాల్గొన్నారు.

దాతల దాతృత్వం మరువలేనిది

విశాలాంధ్ర - గోరంట్ల : శ్రీ సత్యసాయి జిల్లా ఉమ్మడి అనంతపురం జిల్లాలో ఎక్కడలేని విధంగా ఆఖరి సమయంలో పేదలు, సమస్యలతో ఉన్నవారు అంతిమయాత్రలో సహాయ సహకారాలు అందించడంలో భాగంగా మండలంలో ఎవరైనా సరే ఉపయోగించుకునేందుకు పంచాయతీ పాలకవర్గం మరియు దాతల సహకారంతో వైకుంఠ రథంతోపాటు, ఫ్రీ ఫ్రీజర్స్ లను ప్రజలకు అంకితం చేయడం అభినందనీయమని, ఆదర్శనీయమని పెనుకొండ ఎమ్మెల్యే మాల గుండ్ల శంకర నారాయణ, అనంతపురం ఉమ్మడి జిల్లా జడ్పీ చైర్మన్ బోయ గిరిజమ్మ, ఎమ్మెల్సీ మంగమ్మ లు తెలిపారు, శుక్రవారం సాయంత్రం జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల ఆవరణంలో గ్రామపంచాయతీ సర్పంచ్ సరోజా నాగే నాయక్ అధ్యక్షతన వైకుంఠ రథం మరియు డి ఫ్రీజర్లను దాదాపు 27 లక్షల 55 మంది దాతల సహాయ సహకారాలతో ప్రజలకు అందుబాటులో ఉంచడం ఎంతో అభినందనీయం అన్నారు, అదేవిధంగా గోరంట్ల పంచాయతీ ప్రజలకు సహాయ సహకారాలు అందించడంలో దాతలు కూడా ముందుకు రావడం ఎంతో ఆదర్శనీయమని, ఎంతోమందిలో దయాగుణం ఉంటుందని ప్రతి ఒక్కరూ విద్య వైద్యానికి ముందుకు వచ్చి సహాయ సహకారాలు అందించాలన్నారు. ఈ సందర్భంగా దాతల కు గ్రామపంచాయతీ కార్యాలయం ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు, ప్రజలు ప్రతి ఒక్కరూ అవసరమైనప్పుడు గ్రామ పంచాయతీ కార్యాలయంలో మండల ప్రజలకు అందుబాటులో ఉంచడం జరుగుతుందని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఎంపీపీ ప్రమీల మూర్తి, జడ్పిటిసి పాలే జయరామ్ నాయక్, సెంట్రల్ బ్యాంక్ డైరెక్టర్ రైతు విభాగం జిల్లా అధ్యక్షులు పాటూరి శంకర్ రెడ్డి, ఉప సర్పంచ్ రాజారెడ్డి, ఏపీపీ భాస్కర్ రెడ్డి, ఎంపీడీవోలు రఘునాథ్ గుప్తా, అంజినప్ప, పెనుకొండ ఎంపీపీ రామ్మోహన్ రెడ్డి, మార్కెట్ యార్డ్ చైర్మన్ నాగలూరు బాబు, రవి శేఖర్ రెడ్డి, వైస్ ఎంపీపీ రామలక్ష్మమ్మ, పంచాయతీ కార్యదర్శి సతీష్ కుమార్, రామచంద్రారెడ్డి సర్పంచులు ప్రభాకర్ రావు, రామాంజనేయులు, మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ నూర్ మొహమ్మద్, జడ్పీ కో ఆప్షన్ డాక్టర్ భాషా, మండల కో ఆప్షన్ అబ్దుల్ జబ్బర్,రామ చంద్రారెడ్డి,వార్డు సభ్యులు సుబహాన్,అన్సర్ తో పాటు దాతలు,పంచాయితీ సిబ్బంది పాల్గొన్నారు.

డీఎస్సి ఉపాధ్యాయులకు ఘన స్వాగతం

విశాలాంధ్ర - కదిరి : సిఎం జగన్ నిర్ణయం వల్ల ఎన్ పి కుంట మండలానికి చెందిన 15మంది 98 డీఎస్సి లో క్వాలిఫై అయిన ఉపాధ్యాయులకు నంబులపూలకుంట ఎమ్మార్సీ నందు వై ఎస్ ఆర్ టీ ఎఫ్ నాయకులు గంగాధర్ రెడ్డి, రెడ్డెప్ప, ఆంజనేయులు నాయక్, వెంకటరామిరెడ్డి గులాబీలు ఇచ్చి ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా వై ఎస్ ఆర్ టీ ఎఫ్ నాయకులు మాట్లాడుతూ, 98 డీ ఎస్సి ఉపాధ్యాయుల జీవితాలలో వెలుగులు నింపిన ఘనత ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి దేనని కొనియాడారు. 98 డీ ఎస్సి ఉపాధ్యాయులు మాట్లాడుతూ, ముఖ్యమంత్రికి జీవితాంతం రుణపడి ఉంటామని, ఇందుకు కృషి చేసిన ఎమ్మెల్సీ కల్పాలతారెడ్డికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు మహేశ్వర రెడ్డి, శ్రీనివాసులు, శ్రీనివాసరెడ్డి 98 డీఎస్సి ఉపాధ్యాయులు ఉప్పుశ్రీనివాసులు, శివారెడ్డి,గంగిరెడ్డి,సుబ్బారెడ్డి, వెంకటసుబ్బారెడ్డి, తిమ్మారెడ్డి, ద్వారపాలక రెడ్డి, ఈశ్వర రాజు పాల్గొన్నారు.

విగ్రహానికి రెండు లక్షల విరాళం

విశాలాంధ్ర - తనకల్లు : మండల కేంద్రంలోని ఇప్పుడున్న అంబేద్కర్ విగ్రహాన్ని తొలగించి నూతన విగ్రహ ఆవిష్కరించేందుకు విద్యుత్ శాఖలో పనిచేస్తున్న సూర్యనారాయణ 2లక్షల రూపాయల విరాళం ప్రకటించారు. మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ మండల కన్వీనర్ పారేసా ఆధ్వర్యంలో జరుగుతున్న అంబేద్కర్ జయంతి ఉత్సవాల్లో ఈ ప్రకటన చేయగా పలువురు సంతోషం వ్యక్తం చేస్తూ ఆయనకు దృశ్యాలువాతో పూలమాలవేసి సన్మానించారు. రాజ్యాంగ నిర్మాత దేశానికి దిశా నిర్దేశం అందించిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జన్మదినాన్ని దళితులతో పాటు అన్ని వర్గాల ప్రజలు జరుపుకోవడం సంతోషంగా ఉందని,ఆయన ఆశయాలను కొనసాగించడమే ఆయనకు ఘనమైన నివాలి అని సూర్యనారాయణ తెలిపారు.

ప్రవేశ పరీక్షకు ఏర్పాటు పూర్తి

విశాలాంధ్ర-బత్తలపల్లి: మహాత్మా జ్యోతిరావు పూలే గురుకుల వసతి గృహంలో విద్యనభ్యసించడానికి ప్రవేశ పరీక్ష ఏర్పాట్లను పూర్తి చేసినట్లు పాఠశాల ప్రిన్సిపాల్ సత్యనారాయణ పేర్కొన్నారు. 2023-24 సంవత్సరంలో ఐదవ తరగతి చదవడానికి రేపు(ఆదివారం) స్థానిక వసతి గృహం ఆవరణంలో ప్రవేశ పరీక్ష నిర్వహిస్తున్నా మన్నారు. ఈ పరీక్ష కేంద్రానికి 243 మంది అభ్యర్థులను కేటాయించారన్నారు. ఉదయం 10 గంటల నుండి 12 గంటల వరకు పరీక్షలు నిర్వహిస్తారు. అభ్యర్థులను కేంద్రంలోనికి 9:30 నిమిషాల నుండి అనుమతిస్తారు. అభ్యర్థులు పరీక్ష పాడ్, తాగునీటి బాటలు తీసుకెళ్లడానికి అనుమతిస్తారు. ఎలక్ట్రానిక్ పరికరాలు , వాచ్లు, వాలెట్లు ఇతర వస్తువులను ప్రవేశ కేంద్రంలోకి అనుమతించబడమన్నారు. అభ్యర్థులు సమాధానాలను బ్లూ లేక బ్లాక్ పాయింట్ పెన్ తోనే గుర్తించాల్సి ఉంటుందని , పెన్సిల్ తో గుర్తించిన సమాధానాలను పరిగణలోకి తీసుకోరని తెలిపారు. కావున ప్రతి అభ్యర్థి పరీక్ష కేంద్రం వద్దకు అరగంట ముందుగా వచ్చి ఉండాలని కోరారు.

అగ్నిమాపక వారోత్సవాలు ప్రారంభం

విశాలాంధ్ర-ధర్మవరంటౌన్: అగ్నిమాపక వారోత్సవాలు ఈనెల 14వ తేదీ నుండి 20వ తేదీ వరకు నిర్వహిస్తున్నట్లు అగ్నిమాపక అధికారి యు.రాజు శుక్రవారం పేర్కొన్నారు. వారు మాట్లాడుతూముంబై ఓడరేవు నందు జరిగిన అగ్ని ప్రమాదమునందు దాదాపు 64 మంది అగ్నిమాపక సిబ్బంది తోపాటు వందల సంఖ్యలో ప్రజలు మృతిచెందడం జరిగిందని దీనికి గుర్తుగా ప్రతి సంవత్సరం ఏప్రిల్ 14 నుండి అగ్నిమాపక వారోత్సవాలను రాష్ట్రమంతట నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయుడు లక్ష్మీనారాయణ చేతుల మీదుగా గోడ పత్రికలు, కరపత్రాలను విడుదల చేయడం జరిగింది అన్నారు. ఈ వారం రోజులు పాటు ప్రజలలో అవగాహనను కల్పించడం జరుగుతుందన్నారు. మార్గదర్శకులు శివరామి రెడ్డి, ముస్తఫా, హరినాథ్ రెడ్డి, రతచోదకులు- రవీంద్ర నాయక్, కృష్ణా నాయక్, కృష్ణమూర్తి, అగ్ని బటులు- ప్రకాష్ నాయుడు, మధుసూదన్ రెడ్డి, శ్రీనివాసులు,మనోహర్, హరినాథ్ రెడ్డి, బాలకృష్ణ, వీరనారాయణ, హెూంగార్డు -, సతీష్ కుమార్,లచ్చిరాం నాయక్ పాల్గొన్నారు.

బిజెపిని పారద్రోలుదాం దేశాన్ని కాపాడుకుందాం

విశాలాంధ్ర-పెనుకొండ: పెనుకొండ సబ్ కలెక్టర్ కార్యాలయం ఎదుట శుక్రవారం సిపిఐ, సిపిఎం పార్టీల ప్రజల మేలుకొలుపు కార్యక్రమాన్ని విజయవంతం చేయుటకు ఈ సమావేశం సిపిఐ డివిజన్ కార్యదర్శి శ్రీరాముల అధ్యక్షతన నిర్వహించారు. బిజెపి చేస్తున్న మతోన్మాత నిరంకుశ విధానాలను నాయకులు ఎండగట్టారు. ప్రజా వ్యతిరేక నిరంకుశ మతోన్మాద బిజెపిని సాగనంపుదాం దేశాన్ని కాపాడుకుందాం అని 14 నుండి 30 వరకు ప్రచార భేరి కార్యక్రమం భాగంగా పెనుకొండ లో బి అర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా బస్టాండ్లో అంబెత్కర్ విగ్రహాన్నికి పూల మాలవేసి నివళి అర్పించారు. సీపీఐ జిల్లా కార్యదర్శి వేమయ్య యాదవ్ ,సిపియం పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు వి. వెంకటే శ్వర్లు మాట్లాడుతూ దేశంలో ప్రజాస్వామ్యం ప్రమాదంలో పడింది. ప్రతీ వ్యక్తి గొంతెత్తి కేంద్ర ప్రభుత్వ దుర్మార్గాలను నిలదీయవలసిన సమయమిది. లేకుంటే మన భవిష్యత చీకటిమయమైపోతుంది అని అన్నారు. సిపియం పార్టీ జిల్లా కార్యదర్శి ఇంతీయాజ్, కార్యదర్శి వర్గ సభ్యులు వెంకటేష్, పెద్దన్న,జంగాలపల్లి పెద్దన్న, నరసింహాలు, ఫిరంగి ప్రవీణ్ కుమార్ సిపియం మండల కార్యదర్శ రమేష్, బాబా గంగధర్,వెంకటరాముడు సిపిఐ పార్టీ నాయకులు నరసింహ, మల్లికార్జున, వెంకట లక్ష్మమ్మ, నరసింహ, వెంకట్ రాముడు, పాల్గొన్నారు.

విశాలాంధ్ర -బత్తలపల్లి: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక పాలనకు ఎండగట్టేందుకై భారత కమ్యూనిస్టు పార్టీ చేపట్టినటువంటి పాదయాత్ర సంబందించిన గోడ పత్రికలను విడుదల చేశారు. బాబా సాహెబ్ అంబేద్కర్ 132వ జయంతిని బత్తలపల్లి నాలుగు రోడ్ల కూడలిలో ఆయన చిత్రపటం ఏర్పాటు చేసి పూలమాల లు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. భారత కమ్యూనిస్టు పార్టీ ఈనెల 14వ తేదీ నుంచి చేపట్టిన పాదయాత్రకు ప్రజలందరూ పాల్గొని జయప్రదం చేయాలని పోస్టర్లు విడుదల చేసి పిలుపునివ్వడం జరిగింది. రైతు సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కాటమయ్య,ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు పోతలయ్య, జిల్లా వ్యవసాయ కార్మిక సంఘం సహాయ కార్యదర్శి కుళ్లాయప్ప, ఏఐఎస్ఎఫ్ నియోజకవర్గ అధ్యక్షులు శివ, జిల్లా కార్యవర్గ సభ్యులు జగదీష్, సిపిఐ బత్తలపల్లి మండల నాయకులు, ముసలప్ప, సత్యప్ప, దేవ బ్రహ్మ, సూర్యనారాయణ, దేవేంద్ర పాల్గొన్నారు.

విశాలాంధ్ర-కదిరి: కదిరి పట్టణంలోని ఆర్ అండ్ బి బంగ్లాలో సిపిఐ, సిపిఎం పార్టీల ఆధ్వర్యంలో నేటి నేటి నుండి 30వ తేదీ వరకు జరిగే పాదయాత్రల గోడపత్రికలను విడుదల చేశారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు వల్లం రాజేంద్రప్రసాద్ నియోజకవర్గ కార్యదర్శి కదిరప్ప ఆటో యూనియన్ జిల్లా కన్వీనర్ మధు నాయక్ సిపిఎం నాయకులు జగన్మోహన్ మాట్లాడుతూ బీజేపీ కార్పొరేట్ మతోన్మాద విధానాలను ప్రజలలో ఎండగట్టాలన్నారు. సిపిఐ పట్టణ కార్యదర్శి లియాకత్ అలీ, ఏఐకేఎస్ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు హనుమంత్ రెడ్డి, ఉపాధ్యక్షులు మధు,ఏఐవైఎఫ్ జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శి నరసింహులు, మహిళా సమైక్య నాయకురాలు జ్యోతి,సిపిఐ నాయకులు ఉపేంద్ర, తిప్పన్న, శీనా, టిప్పు, రవి, మహిళలు సిపిఐ సిపిఎం నాయకులు పాల్గొన్నారు.

అంబేద్కర్ ఆశాయాలను సాదిద్దాం

విశాలాంధ్ర-పుట్టపర్తి : భారత రాజ్యాంగ నిర్మాత భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ప్రపంచం గర్వించదగ్గ మేధావి అని కలెక్టర్ అరుణ్ బాబు పేర్కొన్నారు. శుక్రవారం పుట్టపర్తి కలెక్టరేట్ లో అంబేద్కర్ 132వ జయంతి సందర్భంగా కలెక్టర్ తో పాటు జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ ఏ.రమణారెడ్డి డి ఆర్ ఓ కొండయ్య, సాంఘిక సంక్షేమ శాఖ డిడి శివ రంగ ప్రసాద్ తదితరులు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఆర్డిఓ భాగ్యరేఖ, మున్సిపల్ వైస్ చైర్మన్లు తిప్పన్న, శ్రీలక్ష్మి, పుడా చైర్పర్సన్ లక్ష్మీ నరసమ్మ, ఎం ఆర్ పి ఎస్ నాయకులు బేకరీ గంగాధర్, నరసింహులు, ఆంజనేయులు, ఎల్ హెచ్ పి ఎస్ ఉపాధ్యక్షుడు రవి నాయక్, శ్రీనివాసులు, గంగులయ్య పాల్గొన్నారు.

విశాలాంధ్ర-నల్లమాడ : డాక్టర్.బి ఆర్ అంబేద్కర్ అడుగు జాడలలో పైనిద్దామని సీపీఐ మండల కార్యదర్శి కుంచపు చంద్ర పిలుపు నిచ్చారు. గురువారం మండల కేంద్రము లోని పంచాయతీ కార్యాలయం సమీపంలో వున్న డా.బి అంబేద్కర్ విగ్రహానికి పూలమాళలు వేసి నివాళులర్పించారు. వైసీపీ మండల కన్వీనర్ కుళ్లాయినాయక్ ఆధ్వర్యంలో పూలమాళలు నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంబేద్కర్ సేవలు కొనియాడారు. ఈ కార్యక్రమంలో సీపీఐ మండల సహాయం కార్యదర్శులు వెంకటరమణ, రమణ, ఆదిలక్ష్మి, నాగేంద్ర,రిటైర్మెంట్ఉపాధ్యాయులు నరశింహులు , ప్రతాప్ ఎస్సీ కాలనీ వాసులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర - హిందూపురం : పట్టణంలోని అంబేద్కర్ సర్కిల్ నందు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కు శుక్రవారం పూలమాలలు వేసి నివాళులు అర్పించిన అనంతరం బహిరంగ సభలో సిపిఐ హిందూపురం పట్టణ కార్యదర్శి కనిశెట్టిపల్లి వినోద్ కుమార్ మాట్లాడుతూ,అంబేద్కర్ 133వ జయంతి సందర్భంగా అంబేద్కర్ గారి ఆశయాలను సాధిస్తామని, జై భీమ్ అంటూ నినాదాలు చేశారు. భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఎన్నో అవమానాలు ఆటంకాలు ఎదుర్కొని, భారత రాజ్యాంగ నిర్మాత అయ్యారని, నేడు ఉన్న పాలకులు భారత రాజ్యాంగానికి తూట్లు పొడుస్తూ పాలన సాగిస్తున్నారని, స్వేచ్ఛ సమానత్వం మానవ హక్కులను కాలరాస్తూ, ప్రకృతి వనరులను అమ్ముకుంటూ, కార్పొరేట్ కంపెనీలకు దాసోహం చేస్తున్నారని తెలిపారు. ప్రతి ఒక్కరి ఇంట్లోనా అంబేద్కర్ గారి ఫోటో ఉండాలని, ఆయన్ని పూజించాలని ఆయనే పేద ప్రజల పాలిట దేవుడని కొనియాడారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు చలపతి, వెంకటేష్, ఇస్మాయిల్, ఫక్రుద్దీన్ తోపాటు పాల్గొన్నారు.

విశాలాంధ్ర - ధర్మవరంటౌన్ : అంబేద్కర్ ఆశయ సాధనాలకు అందరి కృషి ఎంతో అవసరమని సత్యకృపా మహిళా డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ పెద్దిరెడ్డి, కరెస్పాండెంట్ ఆనంద్ రెడ్డి పేర్కొన్నారు. అంబేద్కర్ 132వ జయంతి వేడుకల సందర్భంగా పట్టణంలో ర్యాలీ నిర్వహించి, కళాజ్యోతిలో గల విగ్రహానికి అధ్యాపకులు, విద్యార్థులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. తొలుతా విద్యార్థుల చేత కేకును కట్ చేశారు. తదుపరి విశ్వ భారతి హై స్కూల్లో అంబేద్కర్ జయంతి ఉత్సవాలు స్కూల్ కరస్పాం డెంట్ షేకున్ ఆధ్వర్యంలో విద్యార్థులు నడుమ నిర్వహించారు. అంబేద్కర్ చిత్రపటానికి పూలు వేసి నివాళులర్పించారు. అంబేద్కర్ చేసిన సేవలను వారు కొనియాడారు. తదుపరి విద్యార్థులందరికీ మిఠాయిలను పంచి పెట్టారు. ఉపాధ్యాయ బృందం అధిక సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర-ధర్మవరంటౌన్: పట్టణములోని కళాజ్యోతి సర్కిల్లో గల అంబేద్కర్ విగ్రహానికి పలు రాజకీయ పార్టీ నాయకులు, పలు సంఘాలు శుక్రవారం 132వ జయంతి సందర్భంగా విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఇందులో భాగంగా ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకట్రాంరెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్లు పెనుజూరి నాగరాజు, భాగ్యలక్ష్మి వైయస్సార్సీపీ నాయకులు విగ్రహానికి పూలమాల వేశారు. అదేవిధంగా ఏపీ మాల మహానాడు రాష్ట్ర ఉపాధ్యక్షుడు జూటూరు మహేంద్ర ఆధ్వర్యంలో జిల్లా అధ్యక్షుడు వెంకటేష్, వెంకటరమణ, పరశురాముడు, రామ్మోహన్ తదితరులు నివాళులర్పించారు. అనంతరం ప్రభుత్వాసుపత్రిలో రోగులకు పండ్లు, బ్రెడ్లు పంపిణీ చేశారు. టిడిపి నాయకులు బోయ రవిచంద్ర, చింతపులుసు పెద్దన్న, పురుషోత్తం గౌడ్, కృష్ణాపురం జమీర్ అహ్మద్, అంబటి సనత్, మారుతి స్వామి, మేకల రామాంజనేయులు, నాగూర్ హుస్సేన్ తదితరులు అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అలాగే జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూదన్ రెడ్డి, నాయకులు బెస్త శ్రీనివాసులు, నాయుడు నాయక్ తదితరులు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. తదుపరి బిజెపి నాయకులు డిష్ రాజు, చిగిచెర్ల అరవింద్ రెడ్డి తదితరులు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అదేవిధంగా సత్య కృపా మహిళా డిగ్రీ కళాశాల కరెస్పాండెంట్ డోలా పెద్దిరెడ్డి ఆధ్వర్యంలో విద్యార్థులు,అధ్యాపకులు అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. టిడిపి ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు వరదరాజులు ఆధ్వర్యంలోనూ తదుపరి ఆర్టీసీ బస్టాండులో కూడా అంబేద్కర్ చిత్రపటానికి విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో నాయకులు భూదప్ప రామాంజనేయులు తాడిమర్రి రామాంజనేయులు సుధాకర్లు విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. నాయకులు ప్రజాప్రతినిధులు మాట్లాడుతూ అంబేద్కర్ చేసిన సేవలను వారు కొనియాడారు. వారి అడుగుజాడల్లో నేటి యువతీ యువకులు నడవాలని తెలిపారు.

విశాలాంధ్ర-ధర్మవరంటౌన్: భారత రాజ్యాంగ నిర్మాత భారతరత్న అవార్డు గ్రహీత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 132వ జయంతి వేడుకల సందర్భంగా ఏపీ మాల మహానాడు రాష్ట్ర ఉపాధ్యక్షుడు జూటూరు మహేంద్ర ఆధ్వర్యంలో కళాజ్యోతి సర్కిల్లో గల విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించిన తర్వాత ప్రభుత్వ ఆసుపత్రిలోని రోగులకు బ్రెడ్లు పంపిణీ చేయడం జరిగిందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు వెంకటేష్, రామ్మోహన్ తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా పట్టణంలోని కేహెచ్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అంబేద్కర్ 132వ జయంతి ఉత్సవాలను రాజనీతి శాస్త్ర విభాగ అధిపతి డాక్టర్ గోపాల్ నాయక్ ఆధ్వర్యంలో అధ్యాపకులు, విద్యార్థులు నడుమ ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ జయంతి వేడుకలు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కే ప్రభాకర్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. వారు మాట్లాడుతూ అంబేద్కర్ అంటరానితనం సమాజంలో వివిధ వర్గాల మధ్య వివక్షతను పారదోనదానికి అనేక కష్టాలు పడి సమ సమాజ స్థాపనకు సమున్నత విజ్ఞాన మూర్తి తన సర్వస్వాన్ని త్యాగం చేసిన మహనీయుడని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, బోధనేతర సిబ్బంది అధిక సంఖ్యలో విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

విద్యాశాఖ ఏడికి వినత పత్రం

విశాలాంధ్ర-కొత్తచెరువు: జిల్లాలో 2022-23 సంవత్సరానికి గాను కొత్త చెరువులోనే బాయ్స్ హై స్కూల్లో పదవ తరగతి స్పాట్ వ్యాల్యూషన్ జరుగుతున్న నేపథ్యంలో అక్కడ ఉపాధ్యాయులకు మౌలిక సదుపాయాలు కల్పించాలని, అలాగే 60 సంవత్సరాలు దాటిన ఉపాధ్యాయులకు ఈ స్పాట్ వాల్యూషన్ నుండి మినహాయింపు ఇవ్వాలని, ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సంఘం ఏపీ యుఎస్ ఆధ్వర్యంలో డీఈవో కార్యాలయంలో ఏ డి నాగరాజుకు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు చంద్రబాబు, తదితర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

చలివేంద్రం ప్రారంభం

విశాలాంధ్ర - పెనుకొండ : పెనుకొండ పట్టణంలో శుక్రవారం నాడు అంబేద్కర్ సర్కిల్లో అబ్దుల్ కలామ్ అభివృద్ధి పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన చలివేంద్రం పెనుకొండ డి.ఎస్.పి హుస్సేన్ పీరా చేతుల మీదుగా ప్రారంభోత్సవం జరిగింది. ప్రారంభోత్సవ కార్యక్రమంలో సీఐ కరుణాకర్, ఎస్సై రమేష్ బాబు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. వారు మాట్లాడుతూ వేసవి కాలంలో చలివేంద్రం ఏర్పాటు చేయడం చాలా సంతోషంగా ఉందని,ఎంతోమంది ప్రయాణికులకు, విద్యార్థిని, విద్యార్థులకు ప్రభుత్వ కార్యాలయాలకు, పనుల కోసం వచ్చి పోయే వారికి నీటి కొరత లేకుండా చేయడం, ఆసుపత్రికి వచ్చి వెళ్లేవారికి చలి వేంద్రం ఎంతో ఉపయోగకరంగా ఉంటుంది అన్నారు. ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడానికి ముందుకొచ్చిన అబ్దుల్ కలామ్ కమిటీకి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ శ్రీనివాసులు, అఫిషియల్ క్లబ్ సెక్రటరీ సమీవుల్లా,రవూఫ్,కురుబ నంజుండ,జాఫర్ వలి,పాన్ బాషా, రామాంజినేయులు,నరసింహులు,పెద్దన్న కడియాల సిరాజుద్దీన్ పాల్గొన్నారు.

కలెక్టర్ ను కలిసిన ఎమ్మెల్యేలు

విశాలాంధ్ర-పెనుకొండ: సత్య సాయి జిల్లాకు ఇటీవల నూతన కలెక్టర్ గా బాధ్యతలు చేపట్టిన అరుణ్ బాబుని శుక్రవారం వారి క్యాంపు కార్యాలయం నందు మర్యాద పూర్వకంగా కలిసిన సత్యసాయి జిల్లా అధ్యక్షులు పెనుకొండ శాసనసభ్యులు మాలగుండ్ల శంకర్ నారాయణ,కదిరి ఎమ్మెల్యే సిద్ధారెడ్డి,పెనుకొండ ఎంపీపీ గీతా రామ్మోహన్ రెడ్డి,వైస్ ఎంపీపీ రామాంజనేయులు,అగ్రి చేర్మెన్ కొండల రాయుడు, వారు కలెక్టర్ తో కలిసిన తర్వాత జిల్లా సమస్యలపై రైతుల ఎదుర్కొంటున్న సమస్యలపై,అభివృద్ధి కార్యక్రమాలు వేగం పెంచాలని,అలాగే నిర్మాణపులో ఉన్న పనులను త్వరితగతిన పూర్తి చేయుటకు కృషి చేయాలని చర్చించినట్లు వారు తెలిపారు.

ఉత్తమ సేవలకు ఉగాది పురస్కారాలు



విశాలాంధ్ర - ధర్మవరంటౌన్ : ప్రభుత్వం ప్రతి సంవత్సరం ఇచ్చే ఉగాది పురస్కారాలకు జిల్లా నుంచి నలుగురు పోలీసులు ఎంపిక కావడం జరిగింది. ఇందులో భాగంగానే ధర్మవరం పట్టణంలోనీ వన్ టౌన్ పోలీస్ స్టేషన్లో ఏఎస్ఐ గా విధులు నిర్వహిస్తున్న జి కేతన్న ఉగాది పురస్కార అవార్డుకు ఎంపిక కావడం జరిగింది. ఏఎస్ఐ కేతన్న పోలీస్ శాఖలో ఉత్తమ ప్రతిభ కనపరిచినందుకుగాను ప్రభుత్వం సేవా పతకం అవార్డును ప్రకటించిందని వారు తెలిపారు. అంతేకాకుండా 2018 లో అతి వృత్కృష్ట సేవా పథకాన్ని కూడా పొందడం జరిగిందని వారు తెలిపారు. తదుపరి వన్టౌన్ సీఐ సుబ్రహ్మణ్యం,ఎస్సైలు, సిబ్బంది శుభాకాంక్షలు తెలియజేశారు.

టిడీపీ యువ నాయకుడు మృతి కి నివాళి

విశాలాంధ్ర-రొద్దం: మండల పరిధిలోని కలిపి మరువపల్లి గ్రామము తెలుగుదేశం పార్టీ వీరాభిమాని విజయ్ కుమార్(45)అనారోగ్యంతో బాధపడుతూ చనిపోగా ఇంటికి వెళ్లి భౌతిక కాయనికి తెలుగుదేశం పార్టీ జెండా కప్పి పూలమాల వేసి నివాళులు అర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలియచేసిన తెలుగుదేశం పార్టీ రాష్ట్రకార్యనిర్వహక కార్యదర్శి సవితమ్మ, విజయ్ కుమార్, బాలకృష్ణ వీరాభిమాని మృతునికి భార్య ఇద్దరు పిల్లలు ఉన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ టీడీపీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

రైతులకు అందుబాటులో ఉండండి

విశాలాంధ్ర - మడకశిర : రైతులకు ఎలాంటి అనుమానాలు వచ్చినా వెంటనే వాటికి తగిన సలహాలు సూచనలు చేయాలని ఎమ్మెల్యే డాక్టర్ తిప్పేస్వామి తెలియజేశారు. శుక్రవారం స్థానిక పట్టణంలోని సిడిసిఎల్ఆర్సి కార్యాలయంలో జెడ్ బిఎన్ఎఫ్ సిబ్బందితో ఎమ్మెల్యే సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ తిప్పేస్వామి మాట్లాడుతూ రైతులు అధునాతన పద్ధతిలో వ్యవసాయాలని చేయాలనే ఉద్దేశంతో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు జడ్ బిఎన్ఎఫ్ సంస్థను స్థాపించారని, దీనికి అనుగుణంగా రైతులకు ఉద్యోగులు ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ వారికి అండగా నిలవాలన్నారు. రసాయనిక ఎరువుల కన్నా సేంద్రియ ఎరువులే అధిక దిగుబడులను అందిస్తాయని ప్రతి రైతుకు తెలియజేసి రైతులకు వ్యవసాయ ఖర్చులను తగ్గించాలని సూచించారు. రసాయనిక ఎరువులు అధికంగా వాడితే భూసారం తగ్గడమే కాకుండా మనం తినే ఆహార పదార్థాలు సైతం కలుషితమై ప్రజలు క్యాన్సర్ బారిన పడే ప్రమాదం ఉంటుందని ఆవేదన వ్యక్తం చేశారు.రైతు బాగున్నప్పుడే దేశం సుభిక్షంగా,ఆరోగ్యంగా, ఆనందంగా ఉంటుందని మనదేశంలో రైతును రాజు లాగా గౌరవిస్తారని తెలిపారు. అగ్రికల్చర్ ఏవోలు వీర సరేష్, తిమ్మప్ప, జడ్ బిఎన్ఎఫ్ డిపి రమేష్ తదితరులు పాల్గొన్నారు.